## క్లుప్తంగా

### పది మోటార్లు సీజ్



సీజ్ చేసిన మోటార్లు

**సూర్యాపేట అర్బన్ :** పట్టణంలో నల్లాలకు మోటార్లు పెట్టి నేరుగా నీటిని వాడుకుంటున్న పది మోటార్లను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది సీజ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడారు. పట్టణంలోని 18, 34, 35 వార్డులలో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ముత్యంరాజు గురుస్వామికి సన్మానం



గురుస్వామిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**సూర్యాపేట :** పరశురామ నిర్మితమైన శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వద్ద అవార్డు అందుకున్న రంగు ముత్యంరాజు గురుస్వామిని శుక్రవారం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఉపాధ్యాయులు, పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రెంటల సతీష్ శర్మ, కోటి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం ఉపాధ్యక్షుడు భూపతి శ్రీనివాస్, అఖిల భారత ధర్మ ప్రచార సభ మాజీ జాతీయ కార్యదర్శి వంకాయలపాటి శంకర్ చౌదరి, ఉపాధ్యాయులు కె.రమేష్, గునగంటి శ్రీనివాస్, జి.లక్ష్మణ్, ముంతా శ్రీనివాస్, లిగాల రవి, చౌదరి రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

### ఇంటి పన్ను చెల్లింపుపై 5శాతం మినహాయింపు

**సూర్యాపేట అర్బన్ :** పట్టణ గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు 2025–26 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నును చెల్లించి పన్నుపై 5 శాతం మినహాయింపు పొందాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు బిల్ కలెక్టర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పన్నులు చెల్లించాలని సూచించారు.

### ప్రత్యేక అలంకరణలో లక్ష్మీచెన్నకేశవ స్వామి



ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు

**సూర్యాపేట :** పిల్లలమర్రిలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు లక్ష్మీ చెన్నకేశవ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి, అష్టోత్తర శతనామావళి చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడారు. ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, దర్శించి తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, చైర్మన్ గుకంటి రాజబాబు, బొమ్మిడిల చెన్నకేశవులు, ముడంబై సారిక, గుజ్జా శ్రీదేవి, గవ్వ విజయలక్ష్మి, మెరెడ్డి సువర్ణ, మెరెడ్డి సునంద తదితరులు పాల్గొన్నారు.

### వెంకటమ్మకు నివాళి

**తిరుమలగిరి :** వెలిశాల గ్రామానికి చెందిన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే మందుల సామేల్, మహబూబాబాద్ మాజీ ఎంపీలు సీతారామ్‌నాయక్, కవిత వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా కుంకుమ పూజ



కుంకుమ పూజ నిర్వహిస్తున్న మహిళలు

**సూర్యాపేట :** పిల్లలమర్రిలోని శ్రీసరస్వతి దేవి సమేత బ్రహ్మ దేవాలయంలో పంచమి మూల నక్షత్ర మహా పర్వదినం సందర్భంగా శుక్రవారం శ్రీ సరస్వతీ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని చక్రదేవతకు కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకుడు మునగలేటి సంతోష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

- జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 25 కేంద్రాల ఏర్పాటు
- పూర్తి కావస్తున్న వరికోతలు



తిమ్మాపురంలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గోపి, సీసీ నగేష్

**అర్వపల్లి :** యాసంగి సీజన్‌కుగాను ఓవైపు వరికోతలు పూర్తి కావస్తుండగా.. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. అయితే ఈ సీజన్‌లో మండల వ్యాప్తంగా 20వేల ఎకరాలకు పైగానే వరిపంట సాగైంది. జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ సీజన్‌నందు 25 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో సెర్ప్ ఆధ్వర్యంలో 12, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 5, మ్యాక్స్ ఆధ్వర్యంలో 5, ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 2, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో 1 చొప్పున కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే మిల్లులలో సకాలంలో ధాన్యం దిగుమతి కాక కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. లారీల నుంచి ధాన్యం తొందరగా దించకపోవడంతో మిల్లుల వద్ద లారీలు రోజుల తరబడి ఆగాల్సి వస్తోంది. అధికారులు వెంటనే పరిష్కరించాలని రైతులు, కేంద్రాల నిర్వాహకులు కోరుతున్నారు.

**కొనుగోళ్లు జరుగుతున్నాయి**



మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈసారి 25 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నాం. అన్ని కేంద్రాల వద్ద తగు వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. కేంద్రాలలో ఏవైన సమస్యలు ఉంటే వాటిని వెంటనే సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం.

– జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్

# శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**సూర్యాపేటటౌన్ :** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సీఐ వీరరాఘవులు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలలో శుక్రవారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అలాగే అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ వీరరాఘవులు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడంలో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భవనం మంజూరు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపకులు

**తిరుమలగిరి :** తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేల్‌కు జూనియర్ కళాశాల అధ్యాపక బృందం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వాల్తా శ్రీనివాస్, కట్ట దయాకర్, మహేందర్ పాల్గొన్నారు.

**ఆర్థికసాయం అందజేత..**

శ్రీరాంతండాకు చెందిన ధరావత్ రాజు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎర్ర యాదగిరి, జెమ్మిలాల్, నాయిని కృష్ణ, కిషన్, యాదగిరి పాల్గొన్నారు.

**22న తాటిపాములకు మంత్రి రాక**

ఈ నెల 22వ తేదీన తాటిపాముల గ్రామానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రానున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శుక్రవారం తాటిపాములలో ఆయన పర్యటించి మాట్లాడారు. తాటిపాముల-వస్తాకొండూరు గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై రూ.22 కోట్ల 35లక్షలతో బ్రిడ్జి నిర్మాణం, చెక్ డ్యాం నిర్మాణం, రూ.25లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నలమాద సుదర్శన్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ సత్యనారాయణ, జేఈ చంద్రశేఖర్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హరికిషన్‌రావు, అధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

### ఫణిగిరి శిల్ప సంపదను యునెస్కో గుర్తించాలి

**నాగారం :** ఫణిగిరి బౌద్ధ క్షేత్ర శిల్ప సంపదను యునెస్కో గుర్తించాలని బోధిసత్వ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులిగిల్ల వీరమల్లు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ బౌద్ధ క్షేత్రాలలో ఎంతో పవిత్రమైనది ఫణిగిరి బౌద్ధ క్షేత్రమని అన్నారు.

### కార్యకర్తల కుటుంబాలకు గాదరి కిషోర్ పరామర్శ

**నూతనకల్ :** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, పులుసు కనకయ్యలు అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. అలాగే కొణతం కృష్ణారెడ్డి ఇటీవల వ్యవసాయ బావి వద్ద విద్యుదాఘాతానికి గురై గాయాలపాలయ్యాడు. దీంతో బాధితులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్, పులుసు లింగమల్లయ్య, గడ్డం యాదగిరి, బత్తుల విజయ్, పంతం యాకయ్య, బత్తుల గుర్వయ్య, పంతం కృష్ణయ్య, తొట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



చెక్కు అందిస్తున్న పటేల్ రమేష్ రెడ్డి

**భానుపురి :** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన 6 లక్షల 88 వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, టీపీసీసీ అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి యాదవ్, నాయకులు వెలుగు వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతుల కర్ణాకర్, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వల్దాస్ దేవేందర్, ఫారుక్, అరవింద్ రెడ్డి, పాలడుగు పరశురాములు, కుంచం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాధవ స్మారక సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాలు



చలివేంద్రం ప్రారంభిస్తున్న దాతలు

**సూర్యాపేటటౌన్ :** వేసవి దృష్ట్యా సూర్యాపేట పట్టణంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం మూడు సెంటర్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మాధవ స్మారక సమితి అధ్యక్షుడు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మాధవ స్మారక సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం తుంగతుర్తిలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో సూర్యాపేటలోని సరస్వతీ విద్యానిలయం పాఠశాలలో కూడా పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్, కోశాధికారి రామినేని శ్రీనివాస్, కాచం సత్యనారాయణ, బంటు జనార్దన్, మన్నె గణేష్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత




తిరుమలగిరి : మామిడాల గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు

**తిరుమలగిరి :** రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ మండల కోఆర్డినేటర్ ఎర్ర యాదగిరి అన్నారు. శుక్రవారం మామిడాల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, శాతవాహన రావు, గజ్జి లింగయ్య, సుధాకర్, ప్రేమ్‌ప్రసాద్, అబ్బాస్, శేఖర్‌రెడ్డి, ఎండీ హఫీజ్, శ్రీనివాస్, వెంకన్న, అరవిందరెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, నాయకులు మాచర్ల అనిల్, కొమ్ము జోహర్, నరేష్ గౌడ్, కొండా రాజు, అజయ్ కుమార్, శంకర్, కాసర్ల గణేష్, చిరంజీవి, సత్యనారాయణ, నర్సయ్య, కొండా వెంకన్న, మల్లేష్, మారగాని వెంకటయ్య, రమేష్, అంబేద్కర్, నాగరాజు, వీరయ్య, నాగయ్య రమేష్, సుమన్, రంజిత్ పాల్గొన్నారు.




తుంగతుర్తి : వెంపటిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తుకు సిలువ వేసిన ఘట్టాన్ని ప్రదర్శించారు. క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తాళ్లగడ్డ (సూర్యాపేట) : నిర్మల మాత చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు సిలువ ఘట్టం ప్రదర్శన



చివ్వెంల : ఖాసీంపేటలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్‌లో క్రీస్తు సిలువ ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న క్రైస్తవులు



అర్వపల్లిలోని బాప్టిస్టు చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



చివ్వెంలలోని చర్చిలో..



నూతనకల్ : లింగంపల్లిలో..



తిరుమలగిరిలో ప్రార్థనలో పాల్గొన్న భక్తులు



అర్వపల్లి : కుంచమర్తి క్రాస్ రోడ్డులోని చర్చిలో..

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



తుంగతుర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చెవిటి వెంకన్న యాదవ్

**తుంగతుర్తి :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం రావులపల్లి క్రాస్ రోడ్డు తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేతినేని శ్రీనివాసరావు, గిరిజనులు పాల్గొన్నారు.

**రైతులు మద్దతు ధర పొందాలి**

**తిరుమలగిరి :** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్.మహేశ్వరరావు, వై.నరేష్, జమిలాల్, హఫీజ్ పాల్గొన్నారు.

**మద్దిరాల :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోరెంట్ల, చౌళ్లతండా గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి కంఠం, సీతారాములు, రాంమూర్తి, పశుల అశోక్ యాదవ్, సీఈఓ వెంకటయ్య, బండపల్లి సాగర్, బండపల్లి గణేష్, మరికంటి అశోక్, బయ్య గణేష్, మహేష్ పాల్గొన్నారు.

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో గోపాలకృష్ణ మాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్ టి.జలంధర్, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, శ్రీధర్, సంఘం చైర్మన్ రింగు సత్యం, యూత్‌కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, సోమయ్య, యాగయ్య, యాదయ్య, నిమ్మల కుమార్, సైదులు, నరేష్, నాగరాజు, వీరయ్య, పరమేశ్, శ్రీకాంత్, శ్రీను, నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

### కోచింగ్ సెంటర్ ప్రారంభం

**తుంగతుర్తి :** మాధవ స్మారక సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ స్మారక సమితి సభ్యులు మాట్లాడారు. 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాధవ స్మారక సమితి సభ్యులు కాసం సత్యనారాయణ, మెంచు నాగరాజు, గాజుల సోమన్న, పులిపంపుల సైదులు, నకిరికంటి వెంకన్న, బోధకులు గోపాల్‌రావు, గుగులోతు హిరోజి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దయాయాదవ్‌కు బీపీ మండల్ అవార్డు



అవార్డు అందుకుంటున్న దయాయాదవ్

**తిరుమలగిరి:** బీసీ రిజర్వేషన్ పితామహుడు, బిహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ పేరున ఇచ్చే బీపీ మండల్ అవార్డు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన దయాయాదవ్‌కు లభించింది. హైదరాబాద్‌లోని కస్తూరిబా ప్రెస్ క్లబ్‌లో దయాయాదవ్‌కు ఈ అవార్డును రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై జాతీయ అధ్యక్షుడు రామచంద్రు యాదవ్, వట్టె జానయ్య యాదవ్, సినీ నిర్మాత శ్రీశైలం యాదవ్, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్‌మండల్, తదితరులు పాల్గొన్నారు.

**దయాయాదవ్‌కు సన్మానం..**

బీపీ మండల్ అవార్డు పొందిన దయాయాదవ్‌ను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రఘునందన్‌రెడ్డి, కె.సతీష్, రవీందర్, శోభన్‌బాబు, బర్ల వెంకన్న, శంకర్, త్రిశూల్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

**మద్దిరాల :** మత్తు పదార్థాలతో ప్రజల జీవితాలు నాశనం అవుతున్నాయని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గోరెంట్ల గ్రామంలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వారికి అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం లాంటి మాదక ద్రవ్యాల కారణంగా అనేక మంది తమ జీతాలను కోల్పోయారని అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్‌కు భరోసా కల్పించుకోవాలని సూచించారు.

### మద్యం తాగి వాహనాలు నడపొద్దు

**అర్వపల్లి :** మద్యం తాగి వాహనాలు నడపిన వారు జైలుకు వెళ్లడం తప్పదని ఎస్‌ఐ సీహెచ్.బాలకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక వైజంక్షన్‌లో వాహనాదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాండ్ ట్యాక్స్ విధానంలో ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్లను ఆపి ఓటీపీ, ఇతర పత్రాలను పరిశీలించారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. సాండ్ ట్యాక్స్ విధానంలో నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పి.సైదులు, పి.శ్రీను, మహేష్, సతీష్ పాల్గొన్నారు.

### విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో శుక్రవారం విద్యుదాఘాతానికి గురై మూడు గేదెలు మృతి చెందాయి. బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని నెమ్మాది ఉపేందర్‌కు చెందిన ఒక గేదె, సుంకరి వెంకన్నకు చెందిన రెండు గేదెలను మేత కోసం వదిలిపెట్టారు. అయితే ఆ గేదెలు గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో తెగిపడి ఉన్న ఎల్‌టీ విద్యుత్ వైర్లకు తగిలాయి. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ సుమారు రూ.2లక్షల 40వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# చెరువు మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల అడ్డగింత



చెరువులో ఉన్న ట్రాక్టర్లు, జేసీబీ

**ఆత్మకూర్(ఎస్) :** ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్లు చౌట చెరువులో అక్రమంగా నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్న ట్రాక్టర్లను, జేసీబీని స్థానికులు అడ్డుకొని శుక్రవారం పోలీసులకు అప్పగించారు. అధికారులను మచ్చిక చేసుకొని అనుమతుల పేరుతో కొందరు ఇటుక బట్టీలకు నల్లమట్టిని తరలించేందుకు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత వారం రోజుల క్రితం మట్టిని తరలిస్తుంటే అడ్డుకున్నప్పటికీ అధికారుల సహకారంతో మళ్లీ శుక్రవారం మట్టి తరలించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రేణికుంట్ల ఉపేందర్, నాగరాజు, గంగరబోయిన శ్రీను, మధు, యాకూబ్, తదితరులు ఉన్నారు.